నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం
25 మే 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల







## లెక్కింపు కేంద్రాల్లో పటిష్టమైన భద్రత

### ముందస్తుగా నిర్ణయించిన వ్యక్తులకు మాత్రమే అనుమతి

### స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ రంజిత్ బాషా



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు కేంద్రాలలోకి ముందస్తుగా నిర్ణయించిన వ్యక్తులను మాత్రమే అనుమతించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరాల నిఘా నిరంతరం కొనసాగాలన్నారు. విధులకు నియమించిన అధికారులు, సిబ్బందికి ఒక మార్గం, అభ్యర్థులు వారి ఏజెంట్లు వెళ్లడానికి వీలుగా మరొక మార్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మార్గాల వద్ద దిక్సూచి బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా ఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పర్చూరు, రేపల్లె, వేమూరు ఆర్వోలు జి.రవీందర్, వసంతరాయుడు, హేలా షారోన్, తదితరులు పాల్గొన్నారు.



## కౌంటింగ్ లెక్కింపు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

### ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ శుక్రవారం రైజ్ ఇంజనీ రింగ్ కళాశాలను సందర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో వినియోగించిన ఈ.వి.ఎం.లను ఓట్ల లెక్కింపు కోసం ఈ కాలేజీలో భద్రపరచిన నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ ప్రాంగణంలోని స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు కోసం చేస్తున్న కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. స్ట్రాంగ్ రూములకు వేసిన సీలు, గదుల వద్ద, మొత్తం ప్రాంగణానికి కల్పిస్తున్న భద్రత తదితర అంశాలను వారితో కలిసి పరిశీలించారు. ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ రూములోకి ఈ.వి.ఎం.లను తీసుకువెళ్లడానికి, ఏజెంట్లను అనుమతించడానికి ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. లెక్కింపునకు టేబుల్స్, ఫలితాలను ఎప్పటికప్పుడు డిస్ప్లే చేసేలా చేస్తున్న ఏర్పాట్లను దారికి వివరించారు. కౌంటింగ్ రోజున ఏజెంట్లకు, సిబ్బందికి ఈ ప్రాంగ ణంలో కల్పించే ఇతర సదుపాయాలను కూడా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ), రసూల్ (కాంగ్రెస్), కాలేషా బేగ్ (టి.డి.పి.), బి.రాజశేఖర్ (బి.జె.పి.), పోటి అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఉన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: పచ్చిరొట్ట పైరుల ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని బాపట్ల జిల్లా కేంద్ర వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ బాబు తెలియజేశారు.శుక్రవారం మండలంలోని రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై జనుము,పిల్లిపెసర,వంటి విత్తనాలు రైతులకు సబ్సిడీపై అందిస్తున్నామని,రైతులు వాటిని పొలాల్లో జల్లి 45 రోజుల తర్వాత భూములలో కలియదున్నటంవల్ల భూసారం పెరుగుతుందన్నారు. రైతులు దీన్ని గమనించి పంట పొలాల్లో పచ్చిరొట్ట పైరులు సాగుచేసు కోవాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు అందజేశారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి సునీత,ఏఈఓలు, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

## వీరాంజనేయస్వామి ఆలయంలో గోపూజోత్సవం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామంలో వేంచేసి యున్న శ్రీవీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గోపూజోత్సవం నిర్వహించారు.వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం అర్చకులు శ్రీనివాసమూర్తి భక్తుల చేత గోపూజ చేయించారు. దొప్పలపూడి నారాయణరావు దంపతులు ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి విశేష పూజలు జరిపించారు.ఈ సందర్భంగా పల్లకి ఉత్సవం అనంతరం భక్త సమాజాల వారు లక్ష్మి అష్టోత్తర శతనామ స్తోత్ర పారాయణ,హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించి భజన కీర్తనలు ఆలపించారు.అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### రెండ్రోజుల పాటు ఏపీలో వర్షాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో అల్పపీడనం క్రమంగా బలపడుతున్న నేపథ్యంలో మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. శుక్రవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయు గుండంగా మారుతోందని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 26 తేదీ సాయంత్రానికి అది మరింత బలపడి తుపానుగా మారుతుందని స్పష్టం చేసింది. ఈశాన్యంగా కదులుతూ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారనున్నప్పటికీ దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి ముప్పేమీ లేదని వాతావరణశాఖ స్పష్టం చేసింది. శుక్రవారం నాటికి వాయుగుండం గా మారనున్న బలమైన అల్పపీడనం కారణంగా రాగల రెండు రోజుల్లో కోస్తాంధ్ర తీర ప్రాంత జిల్లాల్లో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకా శాలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర లోని పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలతోపాటు కాకినాడ, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, సత్యసాయి జిల్లాల్లో చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు: గంటా అంజిబాబు



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ గెలుపు రాష్ట్ర అభివృద్ధికి తుది మలుపు అని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బాపట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంటా అంజిబాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పటేల్ నగర్ నందు గల అంజిబాబు నివాసంలో విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో గంటా అంజిబాబు మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బాపట్లలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు విలువలతో కూడిన క్రొత్త నిబంధనతో తీర్మానం చేసుకొని ఓటు హక్కును వినియోగించుకు న్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 35సంవత్సరాలు గా జెండా మోయడమే తప్పా,ఏ పదవి కోసం యంపర్లాడిన దాఖలాలు లేవన్నారు.అదేవిధంగా పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో కూడా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నా విషయం అందరికి విదితమే అని గంటా అభిప్రాయ పడ్డారు.ఎన్నికల సమయంలో సీటు వేరే వారి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అనుకొని విధంగా పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. నాపై నమ్మకం ఉంచి విలువైన ఓటు వేసి నా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పార్టీ ఏజెంట్లుకు కూడా ఖర్చులు ఇవ్వలేని పరిస్థితి నీ అర్థం చేసుకొన్న అభిమానులు అందరికీ కృతజ్ఞుడును అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు తెలియజేశారు. ప్రజలు కానీ,అభిమానులు కు ఆర్థిక సహాయం చేయలేక పోయానని బాధను వ్యక్తం చేశారు.పార్టీ నిధులు వచ్చాయి అనే వాదనను కొట్టి పారేశారు. అలాగే పార్టీ నుండి ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ చూపడం హర్షించదగిన విషయం అని అన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడమే కాకుండా మతోన్మాద శక్తులు చేసే అరాచకాలకు అడ్డుకట్ట వేస్తుందన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యూహాలు ను సిద్ధం చేస్తుంద న్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి, దండు రేణుకా, బక్కా రోశయ్య,డోనేపూడి రవి బాబు,ధనమ్మ, కొమరవోలు శ్రీనివాసరావు,కోనా జయ శాంతి, నన్ని, వేంకటేశ్వర రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు:సిఐ





మద్దిపూడి ,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన మద్దిపూడి లో కొండేపి సీఐ పాండురంగారావు నేతృత్వంలో మద్దిపూడి, పొన్నలూరు, కొండేపి ఎస్సైలు శివ బసవరాజు, వెంకట రాజేష్, కృష్ణ బాజీ బాబులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అణువులు క్షుణ్ణంగా పరిశీలించి అనుమానితంగా ఉన్న 14 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కౌంటింగ్ రోజు అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సిఐ పాండురంగారావు తెలిపారు. అందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి పండ్లను తినేముందు ఎందుకు నీటిలో నానబెట్టాలి? తెలుసుకోండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వేసవికాలంలో పళ్లకు రారాజు అయిన మామిడి పండ్లను తినాలి అని ఆరాటపడని వారు ఎవరు ఉండరు. అయితే మామిడి పండ్లను తినాలి అనుకునేవారు, పండ్లను తినే ముందు మామిడి పండ్లకు సంబంధించి కొన్ని విషయాలను కచ్చితంగా తెలుసుకోవాలి. మార్కెట్లో కొనుగోలు చేసి ఇంటికి తీసుకువచ్చిన మామిడి పండ్లను వెంటనే కడిగి కోసుకొని తినకూడదు. మామిడి పండ్లు తినేముందు నీళ్ళలో నానబెట్టాలి మామిడి పండ్లను తినే ముందు కనీసం రెండు గంటలపాటు నీళ్లలో నానబెట్టాలి. లేదంటే ఆ మామిడి పండ్లను తినడం వల్ల అనేక రకాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎందుకు మామిడి పండ్లను తినేముందు నీళ్లలో నానబెట్టాలి అంటే.. నీళ్లలో మామిడి పండ్లను నానబెట్టడం వల్ల వాటిపై ఉండే మలినాలతో పాటు రసాయనాలు కూడా తొలగిపోతాయి.కార్బైట్ తో పండిస్తున్న మామిడి పండ్లు రెండు గంటలు నానబెట్టి ఆపై శుభ్రంగా తుడిచి మామిడిపండును తినడం వల్ల ఎటువంటి చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం. ప్రస్తుతం మార్కెట్లో మామిడి పండ్లను రసాయనాలతోనే పండిస్తున్నారు. న్యాచురల్ గా పండిన మామిడి పళ్ళు విక్రయించేవారు చాలా తక్కువ మంది. కార్బైడ్ వంటి రసాయనాలతో పండించే మామిడి పళ్ళు తోలు పై భాగంలో ఈ రసాయనాలకు సంబంధించిన మూలాలు ఉంటాయి.మామిడి పండ్లలో థర్మో జెనిక్స్ రెండు గంటల పాటు నీళ్లలో నానబెట్టిన ప్పుడు అవి పూర్తిగా తొలగిపోతాయి. అంతేకాదు మామిడి పండులో థర్మో జెనిక్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని చేస్తాయి. నీళ్లలో మామిడి పండ్లను నానబెట్టడం వల్ల థర్మో జెనిక్స్ ఉత్పత్తి తగ్గుతుంది. నానబెట్టకుండా మామిడి పండ్లను తింటే మామిడి పండుకు ఉండే సొన కారణంగా నోట్లో పుండ్లు అయ్యే అవకాశం ఉంటుంది. పండ్లను నీళ్లలో పెట్టకుండా తింటే వేడి కురుపులు మొటిమలు వస్తాయి.



మామిడి పండ్లపై హానికరమైన మందుల ప్రభావం అంతేకాదు మామిడి చెట్లను సాగు చేసే రైతులు, కాత బాగా ఉండాలని అనేక రసాయనిక మందులను వాడుతారు. బాగా నీళ్లలో నానబెట్టి కడిగి తినకుంటే ఈ హానికరమైన మందుల ప్రభావంతో తలనొప్పి, వాంతులు, మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇలా అనేక కారణాల దృష్ట్యా మామిడి పండ్లను కచ్చితంగా నీళ్ళల్లో రెండు గంటల పాటు నానబెట్టిన తర్వాత శుభ్రంగా తుడుచుకొని తినండి.


పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC
Group-1, 2 DSC
Police Exams

# కరెంట్ అఫైర్స్

**ఏపీపీఎస్సీ, టీఎస్పీఎస్సీ పరీక్షలలో కరెంట్ అఫైర్స్ ఓ ముఖ్య విభాగం. 2023 జనవరి నుంచి డిసెంబరు వరకు గల కరెంట్ అఫైర్స్‌కు ప్రజ్ఞ 27 డిసెంబరు 2023 సంచిక చూడండి. దీనిని సూర్య పేపర్ ఆన్‌లైన్ వెబ్ సైట్ www.suryaa.com లో చూడవచ్చు. 4 జనవరి నుంచి ఏప్రిల్ వరకు గల కరెంట్ అఫైర్స్ ఈ సంచికలో అందిస్తున్నాం...**


- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ డాంగ్ జున్‌ను కొత్త రక్షణ మంత్రిగా నియమించారు.
- దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు.
- నేపాల్ క్రికెటర్ సందీప్ లమిచానే రేప్ కేసులో దోషిగా తేలాడు.
- ఈ ఏడాది ప్రపంచ జనాభా 7.5 కోట్లు పెరిగిందని, జనవరి 1 నాటికి అది 800 కోట్లకు చేరుకుంటుందని యూఎస్ సెన్సస్ బ్యూరో వెల్లడించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధి రేటు 1 శాతం లోపేనని, అదే అమెరికాలో 0.53 శాతమని తెలిపింది.
- పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ బరిలోకి దిగుతున్నది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ బునేర్ జిల్లాలోని జనరల్ స్థానమైన పీకే-25 నుంచి డాక్టర్ సవీరా పర్కాష్ పోటీ చేస్తున్నారు. బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు.
- క్రిమికీటకాలు, పక్షులు, జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధుల్లో నూతనంగా 'జోంబీ డీర్' వ్యాధి చేరింది.
- భారత్‌పైనా, ప్రధానమంత్రి నరేంద్రమోదీపైనా మాల్దీవుల మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు రాజేశాయి. ఇటీవల ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనను ఉద్దేశిస్తూ మాల్దీవుల మంత్రులు సామాజిక మాధ్యమాల్లో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై భారత్ తీవ్రంగా మండిపడింది. బాలీవుడ్ నటులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు, నెటిజనులు సోషల్‌మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల్దీవులను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. మాల్దీవుల ప్రతిపక్షాలు కూడా ఆ దేశ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. దీంతో మాల్దీవుల ప్రభుత్వం వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ముగ్గురు డిప్యూటీ మంత్రులపై సస్పెన్షన్ వేటు వేసింది.
- అయిదు దేశాలను పూర్తికాల సభ్యులుగా చేర్చుకొన్నామని బ్రిక్స్ ప్రకటించింది. బ్రిక్స్‌కు నాయకత్వం వహిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలను కొత్త సభ్యులుగా చేర్చుకొన్నారు.
- కెనడాలో ఆశ్రయం పొందుతున్న గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్‌ను భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది.
- అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోగల ఫోర్ట్ లాడర్‌డేల్‌లో టోర్నడో బీభత్సం సృష్టించింది.
- ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ , అతని ఇద్దరు కూతుళ్లు విమాన ప్రమాదంలో మరణించారు.
- ఇజ్రాయెల్ తన లక్ష్యాలను సాధించే వరకూ పాలస్తీనా యుద్ధం ఆగదని, ముఖ్యంగా హమాస్‌ని పూర్తిగా సర్వనాశనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు స్పష్టం చేశారు.
- అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అని ఐక్యరాజ్యసమితి తన ఆర్థిక రిపోర్టులో పేర్కొన్నది. భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతంగా ఉంటుందని యూఎన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ తన రిపోర్టులో తెలిపింది.
- థాయిలాండ్‌లో గబ్బిలం జాతికి చెందిన కొత్త వైరస్‌ను గుర్తించారు.
- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక 54వ వార్షిక సదస్సులో ప్రపంచ పర్యావరణం, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక మాంద్యం తదితర అంశాలపై ప్రభుత్వ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు చర్చలు జరపనున్నారు.
- మాల్దీవ్స్ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత్ మార్చి 15 లోగా తమ దేశం నుంచిసైనికులను ఉపసంహరించుకోవాలని అన్నారు
- 2023-24 ఏడాదికి ప్రపంచంలోని ఉత్తమ బియ్యంగా బాస్మతి నిలిచిందని దని ప్రముఖ ఫుడ్, ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ ప్రకటించింది. బాస్మతి తర్వాత రెండో స్థానంలో ఇటలీకి చెందిన అర్బోరియో, మూడో స్థానంలో పోర్చుగల్‌కు చెందిన కరోలినా బియ్యం నిలిచాయి. నాలుగైదు, స్థానాలను స్పెయిన్, జపాన్ బియ్యం దక్కించుకున్నాయి.
- ప్రపంచవ్యాప్తంగా ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తివంతమైనవి గా హెన్లే పాస్‌పోర్ట్ ఇండెక్స్ పేర్కొన్నది. టాప్ ర్యాంకులో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ దేశాలు ఉన్నాయి. ఈ పాస్‌పోర్టులు ఉన్నవాళ్లు 194 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. తాజా ర్యాంకుల్లో ఇండియా పాస్‌పోర్ట్ 80వ స్థానంలో ఉన్నది. ఇండియా పాస్‌పోర్ట్ తో 62 దేశాలకు వీసా లేకుండానే వెళ్లవచ్చు.




- భూమిపై 1,25,000 సంవత్సరాల్లో అత్యంత వేడి సంవత్సరంగా 2023 నమోదైంది.
- ఫ్రాన్స్ నూతన ప్రధానిగా గాబ్రియెల్ అట్టల్ నియమితులయ్యారు. ఈ పదవి చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడు, తొలి గే వ్యక్తిగా అట్టల్ నిలిచారు. పెన్షన్, వలస నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ మాక్రాన్ సర్కార్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ దేశ ప్రధాని పదవికి ఎలిసాబెత్ బోర్న్ రాజీనామా చేయటంతో ఈ మార్పు జరిగింది.
- చంద్రుడిపైకి అమెరికా చేపట్టిన మూన్ మిషన్ విఫలమైంది. ప్రయోగం జరిపిన 24 గంటల్లోనే 'పెరిగ్రిన్ స్పేస్‌క్రాఫ్ట్'లో ఇంధన లీకేజ్ సమస్య తలెత్తినట్టు సైంటిస్టులు గుర్తించారు
- బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ 222 స్థానాల్లో విజయం సాధించినట్లు చీఫ్ ఎన్నికల కమిషనర్ కాజి హబిబుల్ అవాల్ తెలిపారు.
- కుక్క మాంసం తింటే 3 ఏళ్ళ జైలు శిక్ష విధిస్తూ దక్షిణ కొరియా కొత్త చట్టం తెచ్చింది.
- ప్రపంచ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 81వ 'గోల్డెన్ గ్లోబ్' అవార్డుల్లో హాలీవుడ్ చిత్రం 'ఓపెన్‌హైమర్' నాలుగు విభాగాలలో అవార్డులు గెలుచుకుంది. ఈ సినిమా ఉత్తమ నటుడు (సిలియన్ మర్ఫీ), ఉత్తమ దర్శకుడు (క్రిస్టఫర్ నోలన్), ఉత్తమ సహాయ నటుడు (రాబర్ట్ డౌనీ జూనియర్), ఉత్తమ ఒరిజినల్ స్కోర్ (లుడ్విగ్ గోరాన్సన్) కేటగిరిల్లో ఓపెన్‌హైమర్ అవార్డులు గెలుచుకుంది. ఉత్తమ నటిగా కిల్లర్స్ ఆఫ్ ద ఫ్లవర్ మూన్ సినిమాలో నటనకు లిలీ గ్లాడ్‌స్టోన్ కు ఈ అవార్డు దక్కింది.
- బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబుల్ హసన్మగుర 1 నియోజకవర్గం నుంచి గెలుపొందాడు.
- ఈక్వెడార్‌లోని అమెజాన్ అడవుల్లో 3 వేల ఏళ్ల కిందటి మహానగరాన్ని పరిశోధకులు గుర్తించారు.
- తైవాన్ దేశాధ్యక్ష ఎన్నికల్లో చైనాను వ్యతిరేకించే డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (డీపీపీ)కి చెందిన విలియం లై షింగ్-తే ఘన విజయం సాధించారు.
- మొజాంబిక్ అధ్యక్షుడు ఫిలిప్ జసింటో నుయిషీతో ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ భేటీ జరిగింది. గాంధీనగర్‌లో జరుగుతున్న వైబ్రాంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు మొజాంబిక్ అధ్యక్షుడు గుజరాత్‌కు వచ్చారు.
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన కరెన్సీగా కువైట్ దినార్ నిలిచింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఒక్క దినార్ విలువ 3.25 డాలర్లుగా ఉన్నది.
- పసిడి నిల్వల్లో అమెరికా అగ్రస్థానంలో ఉంది.
- అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో రెండు ప్రభుత్వ పాఠశాలల పాఠ్య ప్రణాళికలో హిందీని ప్రపంచ భాషగా చేర్చారు. అక్కడి హార్నర్ మిడిల్ స్కూల్, ఇర్వింగ్టన్ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యప్రణాళికలో ప్రయోగాత్మకంగా హిందీని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.
- 20 అంతస్తులు (డెక్స్) కలిగిన అత్యంత విలాస వంతమైన భారీ ఓడ, ప్రపంచంలోనే అతిపెద్ద ఓడగా రికార్డు సృష్టించిన 'ఐకాన్ ఆఫ్ ద సీస్' మొదటి సముద్ర ప్రయాణం ఈనెల 27న మియామి (అమెరికా) నుంచి మొదలుకానున్నది.

దీని వివరాలు.. మొత్తం అంతస్తులు.. 20, పొడవు.. 365 మీటర్లు, గదులు: 2805, ప్రయాణికుల సామర్థ్యం:7,600, పనిచేసే సిబ్బంది: 2,350, నిర్మాణం: రాయల్ కరీబియన్ ఇంటర్నేషనల్‌కంపెనీ, ఇంధనం: ద్రవరూప సహజ వాయువు.

- చందమామపై పరిశోధనలకు జపాన్ ప్రయోగించిన స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్(ఎస్-ఎల్ఐఎం-స్లిమ్) జనవరి 19న చంద్రుడి ఉపరితలంపై దిగింది. అంతరిక్ష నౌకను 'పిన్‌పాయింట్ టెక్నాలజీ' ఉపయోగించి చంద్రుడి మధ్య రేఖకు దక్షిణంగా సమీపంలోని ఒక బిలం వాలుపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసినట్టు జపాన్ అంతరిక్ష సంస్థ(జక్సా) ప్రకటించింది. ఈ ఘనత సాధించిన ఐదో దేశంగా జపాన్ నిలిచింది. లక్ష్యానికి 100 మీటర్ల(328 అడుగుల) దూరంలో జపాన్ అంతరిక్ష సంస్థ(జక్సా) ల్యాండింగ్ ప్రక్రియను చేపట్టిందని రాయిటర్స్ ప్రకటించింది. ఇప్పటికే చంద్రుడి ఉపరితలంపై అంతరిక్ష నౌకను సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన దేశాల జాబితాలో సోవియట్ యూనియన్, అమెరికా, చైనా, భారత్ ఉన్నాయి.
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రామాలయం ఆస్ట్రేలియాలో నిర్మాణం కానుంది. దీని ఎత్తు 721 అడుగులు.
- బలూచిస్థాన్‌లో ఇరాన్ జరిపిన దాడులపై పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఇరాన్‌లోని సియెస్థాన్-బలూ చిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదులు తలదాచుకున్నట్టుగా భావిస్తున్న నిర్దిష్ట లక్ష్యాలపై సైనిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో నలుగురు పిల్లలు సహ తొమ్మిది మంది మరణించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.



- తొమ్మిదేండ్ల వయసున్న భారత సంతతికి చెందిన ప్రీషా చక్రవర్తి 'ప్రపంచంలో తెలివైన విద్యార్థుల జాబితా'లో చోటు దక్కించుకున్నది. ప్రస్తుతం ఈ బాలిక అమెరికాలోని కాలిఫోర్నియాలో గ్రేడ్ 3 చదువుతున్నది.
- ప్రపంచంలో రెండవ ఉత్తమ నాన్ ఆల్కహాలిక్ పానీయంగా మసాలా ఛాయ్ ఎంపికైంది.
- దేశ రాజ్యాంగాన్ని మార్చేయాలని ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ పిలుపునిచ్చారు. దక్షిణ కొరియాను నెంబర్ వన్ శత్రుదేశంగా ఆ రాజ్యాంగంలో పేర్కొవాలని కిమ్ ఆదేశించారు. కొరియా ద్వీపకల్ప ఏకీకరణ సమయంలో నిర్మించిన రీయునిఫికేషన్ స్థూపాన్ని కూల్చివేయాలని కిమ్ పేర్కొన్నారు. నార్త్ కొరియా రాజధాని ప్యోంగ్ యాంగ్‌లో ఆ స్థూపాన్ని కిమ్ తండ్రి నిర్మించారు.
- ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.
- ప్రపంచ సుందరి పోటీలకు ఈసారి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ఈ పోటీలు ఢిల్లీ, ముంబై వేదికగా జరుగుతాయి.
- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) లో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు.
- అంగారక గ్రహంపై పరిశోధనలకు మూడేళ్ల క్రితం అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ పంపిన, ఇతర గ్రహంపై ఎగిరిన తొలిహెలికాప్టర్‌గా చరిత్ర సృష్టించిన 'ఇంజెన్యూటీ' ప్రస్తుతం ఎగరలేని స్థితిలో ఉన్నట్టు నాసా ప్రకటించింది. ఈ నెల 18న దీన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేస్తుండగా రోటర్ బ్లేడ్లు దెబ్బతినడమే ఇందుకు కారణమని వెల్లడించింది. 'పర్సెవరెన్స్' రోవర్ ద్వారా 2021 ఫిబ్రవరిలో అంగారక గ్రహంపైకి చేరిన ఈ హెలికాప్టర్ ఇప్పటివరకు అరుణ గ్రహ వాతావరణంలో 72 సార్లు ఎగిరింది.
- మహిళను దారుణంగా చంపిన కేసులో అమెరికాకు చెందిన కెన్నెత్ యుగెన్ స్మిత్ (58) కి ప్రపంచంలోనే తొలిసారిగా నైట్రోజన్ గ్యాస్ ద్వారా మరణ శిక్ష అమలుచేశారు.
- సామాజిక మాధ్యమం వినియోగంపై మార్గదర్శకాలు జారీచేసిన తొలిఅమెరికన్ నగరంగా న్యూయార్క్ నిలిచింది.సోషల్‌మీడియా ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ (ఎక్స్),యూట్యూబ్, వాట్సాప్ వంటి వేదికల మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతు న్నదని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. వీటిని పరిగణనలోకి తీసుకొన్న అమెరికాలోని న్యూయార్క్ సోషల్ మీడియాను పొగాకు, గన్స్‌లాగా ప్రజారోగ్యానికి ప్రమాదకరమని అధికారికంగా ప్రకటించింది.
- ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు.
- మహిళల సింగిల్స్ ఫైనల్లో సబలెంక (బెలారస్) 6-3, 6-2తో జెంగ్ (చైనా)పై విజయం సాధించింది.
- 'టైమ్ ఔట్' విడుదల చేసిన ప్రపంచంలో టాప్-50 నగరాల జాబితాలో ముంబై పన్నెండో స్థానంలో ఉంది. భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం ముంబై మాత్రమే

# వైభవంగా శ్రీవేణుగోపాల స్వామి రథోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి వారి కళ్యాణం తోపాటు సాయంత్రం రథోత్సవం వైభవంగా జరిగింది. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం పాత ఊరు మీదగా తిరిగి ఆలయానికి చేరుకుంది ఉలవపాడు తోపాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17న ప్రారంభమైనాయి. శనివారం చప్పరసేవ దొంగల దోపు, ఆదివారం ముసుగుల సేవ ధ్వజావరోహణ జరుగుతాయి. ఈ నెల 27న ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుధీష్ చంద్రారెడ్డి, ఆలయ కార్యని ర్వహణాధికారి కె.పి.వర ప్రసాద్ పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సిఐ నఫీజ్ బాష, ఎస్ఐ బాజీరెడ్డి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా మొహమ్మద్ జైన్ ఒడుగుల కార్యక్రమం

పొదిలి ,మేజర్ న్యూస్: షేక్ చిన్న మహబూబ్ బాషా, గౌసియా బేగం మనవడు షేక్ రబ్బాని షేక్ రేష్మల ఏకైక కుమారుడు షేక్ మొహమ్మద్ జైన్ ఒడుగుల వేడుకలు శుక్రవారం స్థానిక సాయి కళ్యాణ మండపంలో



ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పలువురు పాల్గొని చిన్నారి షేక్ మొహమ్మద్ జైన్ ను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దర్శి డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి పెట్టెల శంకర్, జువ్వ లేరు సర్పంచ్ సెనగల సుధాకర్ రెడ్డి, ముల్లా ఖయ్యూం, ముల్లా జిల్లాని భాష, ముల్లా సుల్తాన్, సుబ్బారావు, షేక్ సందాని, వెన్న వెంకటేశ్వర్ రెడ్డి, కొంగర వెంకట్రావు, డాన్, అలీ, వీరి శెట్టి సురేష్ ,కుటుంబ సభ్యులు సన్నీ ,రసూల్ ,నజీర్ , సందా ని భాష, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిపిఎస్సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు

బాపట్ల, మేజర్‌న్యూస్: డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ చేపట్టే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్‌లో సమావేశం జరిగింది. బాపట్ల జిల్లాలో ఈనెల 25వ తేదీన ఏపీపీఎస్సీ పరీక్ష జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి చెప్పారు. జిల్లాలో 200 మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కాబోతున్నారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. చీరాల పరిధిలోని సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, క్యాలిక్యూలేటర్, ట్యాబ్స్, ఐప్యాడ్, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, హ్యాండ్ బ్యాగులు, రైటింగ్ ప్యాడ్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షగా ఏపీపీఎస్సీ నిర్వహిస్తోందన్నారు. అభ్యర్థులను ఉదయం 7:30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. ఉదయం 8:30 గంటల తర్వాత పరీక్షా



కేంద్రాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు జయంతి, విజయనిర్మల, వేటపాలెం తహసిల్దార్ కృష్ణకాంత్, ఉప తహసిల్దార్ భాగ్యరాజు, వైద్య ఆరోగ్య శాఖ నుంచి రవికుమార్, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని రావిపాడు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన 500 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణాన్ని చూసేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జూన్ మూడవ తేదీన వసంత కార్యక్రమంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాలు 12 రోజులు నిర్వహించనున్నారని మొదటిరోజు సూర్య వాహనం, రెండవ రోజు చంద్ర వాహనం, మూడవరోజు సింహ వాహనం, నాలుగవ రోజు వ్యాలీ వాహనం, ఐదవ రోజు శేష వాహనం, ఆరవ రోజు పొన్నవాహనం, ఏడవ రోజు హనుమ వాహనం, ఎనిమిదవ రోజు గరుడ వాహనం, తొమ్మిదవ రోజు గజవాహనం, పదవరోజు రథోత్సవం, పదకొండవ రోజు ఆశ్య వాహనం, పన్నెండవ రోజు వసంతోత్సవం తో రోజుకు ఒక రూపంలో రోజుకొక వాహనంలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని అర్చకులు తెలిపారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు వస్తున్న భక్తుల కొరకు ఆలయ కమిటీ సభ్యులు సకల సదుపాయాలను కల్పించారు. 500 సంవత్సరాల పురాతన దేవాలయం కావడంతో భక్తి శ్రద్ధలతో భక్తులు ఏవైనా కోరికలు కోరితే తప్పకుండా నెరవేరుతాయి అని ఇక్కడి గ్రామస్తుల ప్రగాఢ నమ్మకం. ఈ దేవాలయం పూర్వం జనమే జయ మహర్షి నిర్మించాడని ఇక్కడ అర్చకులు తెలిపారు. రథోత్సవం రోజు ప్రకాశం జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావిపాడు గ్రామానికి చేరుకొని వేణుగోపాల స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని ఈ ఆచారం తరతరాల నుండి వస్తుందని గ్రామస్తులు తెలిపారు.

# ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ రిటర్నింగ్ అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బంధీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తం ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చిన్న పొరపాటుకు కూడా తావివ్వకుండా, ప్రతీఒక్కరూ ఎంతో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన విధులను పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికోసం ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అందరూ సమగ్ర అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, అందువల్ల సిబ్బంది అంతా ఉదయం 5 గంటలకే తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు చేరుకొని, అంతా సిద్ధం చేసుకోవాలని సూచించారు. లెక్కింపు కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఇవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు సర్వీసు ఓట్ల లెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహన చేసుకొని తదనుగుణంగా సన్నద్ధం కావాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్లు అధిక సంఖ్యలో పోలైనందున, లెక్కింపు పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఓట్ల లెక్కింపు గదిలో సిసి టివి ఉంటుందని, ఇవిఎంలు తీసుకువచ్చిన దగ్గరనుంచి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు వీడియో రికార్డింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించబడునని తెలిపారు. ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే సిబ్బందికి, ఏజెంట్స్‌కు గుర్తింపు కార్డులను జారీచేయడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తొలివిడత లెక్కింపు, మలివిడత లెక్కింపు ప్రక్రియలను వివరించారు. సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25, 27వ తేదీల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. తొలుత ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వివిధ దశల్లో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన, డిఆర్ఓ శ్రీలత, ఒంగోలు, దర్శి, కనిగిరి, వై.పాలెం, కొండపి, గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గాల అర్ఓలు, ఏఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి హనుమజ్జయంతి శ్రీరామ నామ సప్తాహ్నిక మహోత్సవాలు ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో 26వ తేది ఆదివారం నుండి జూన్ 2వ తేది వరకు శ్రీరామ నామ సప్తాహ్నిక మహోత్సవ కార్యక్రమాలు ఆలయ ఆర్చకులు, అష్టావధాని బ్రహ్మశ్రీ ఇలపావులూరి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో జరుగున్నాయి, కార్యక్రమాల వివరాలు....



- 26వ తేది ఆదివారం ఉదయం అఖండజ్యోతి ప్రజల్వన కార్యక్రమం....
  శ్రీరామ జయరామ జయరామ రామనామ సంకీర్తన...ఉదయం 7 గంటల
  నుండి 8.00 గంటల వరకు స్వామి వారికి చందన అలంకారం సమర్పణ...
- 27వ తేది సోమవారం సాయంత్రం 7 గంటలకు ద్రాక్ష ఫలములతో స్వామివారికి విశేష అలంకరణ కార్యక్రమం.......
- 28వ తేది మంగళవారం సాయంత్రం 7 గంటలకు స్వామివారికి లక్ష నాగవల్లి దళార్చన (లక్ష తమలపాకులతో) కార్యక్రమం....
- 29వ తేది బుధవారం స్వామివారికి అరటి కదళీ ఫలములతో అలంకరణము.
- 30వ తేది గురువారం స్వామివారికి లక్ష మల్లెలతో అర్చన కార్యక్రమం....
- 31వ తేది శుక్రవారం స్వామివారికి నిమ్మకాయలతో అలంకారము...
- జూన్ 1వ తేది శనివారం స్వామివారికి గజమాలతో అలంకరణ...
- 2వ తేది ఆదివారం స్వామివారికి వడమాల అలంకరణ, 108 హనుమాన్ చాలీసా పారాయణము జరుపబడును..
- గాంధీనగర్ మహిళలచే ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు విష్ణు సహస్రనామ పారాయణము...

1వ తేది శనివారం హనుమ జయంతిని పురస్కరించుకొని దేవస్థానం వద్ద మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థాన కమిటీ తెలిపారు.

# రాబోయేది కూటమి ప్రభుత్వమే

**- చిరువ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా - ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి**





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర, కేంద్రాలలో జూన్ 4వ తేది తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని దర్శి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణంలోని చిరు వ్యాపారులతో ఆమె కొద్ది సేపు కాయ కూరలు కొంటు ముచ్చటించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ అమ్మబోతే అడవి కొనబోతే కొరివి మాదిరిగా ప్రజలు ను వైకాపా ప్రభుత్వం చేసిందని, రైతులు అరకొరగా పండిన పంటలకు సరైన మద్దతు ధరలు కూడా లేవని డాక్టర్ గొట్టిపాటి అన్నారు. కూటమి ప్రభుత్వంలో చిరు వ్యాపారుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దర్శిలో ఒక సాధారణ మహిళగా కూరగాయల షాప్‌కి వెళ్లి కూరగాయలు కొంటూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవి కదా త్రాగునీరు తగినంత అందుతుందా అలాగే పెరిగిన విద్యుత్ చార్జీలతో వ్యాపారాలు ఎలా ఉన్నాయి అని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వం అని మీ సమస్యలు అన్నిటికి నేను భరోసాగా ఉంటానని స్పష్టం చేశారు. దర్శి పట్టణంలో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనకు నేను మీకు అండగా ఉంటాను.మీ బిడ్డగా నన్ను ఆదరించారు. ప్రజలు ఆమె ఔదార్యాన్ని మెచ్చుకున్నారు. కౌంటింగ్ టెన్షన్ లేకుండా ప్రశాంతంగా కూరగాయలు కొంటూ ప్రజలతో మాట్లాడుతూ, ప్రజల్లో కలిసిపోతూ ప్రజలను ఆకట్టుకున్నా తీరు బాగుందని ప్రజలు అంటున్నారు.

# ఆమంచిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- ప్రజాసంఘాల నాయకులు - దళిత డిఎస్పి బేతపూడి ప్రసాద్‌కు ఆమంచి బహిరంగ క్షమాపణ చెప్పాలి**



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల దళిత డిఎస్పి బేతపూడి ప్రసాద్‌ను అవమాన పరిచేలా మాజీ ఆమంచి కృష్ణమోహన్ మీడియా సమావేశంలో మాట్లాడటంను ఖండిస్తున్నామని తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు ఆమని చెప్పి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజాసంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పేరాలలోని స్థానిక గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో డీఎస్పీపై ఆమంచి వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. చీరాల నియోజకవర్గంలో దళితులు సుమారు 40 వేల ఓటర్లకు పైగా ఉన్నారని దళితులు పట్ల ఆమంచి ఆది నుండి చిన్న చూపు చూస్తూ వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసేవారు అన్నారు. అతనిని విభేదించిన వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ కుంగ తీసేవాడని ఆరోపించారు. గతంలో ఎన్నికల సమయంలో కూడా సాక్షాత్తు జిల్లా ఎస్పీని అసభ్య పదజాలాలతో దుర్భాషలో ఆడిన చరిత్ర ఆమంచిది అన్నారు. పోలీసు అధికారులను దుర్భాషలాడటం ఆమంచికి పరిపాటి అన్నారు. దళిత సామాజిక వర్గంలో పుట్టి ఎంతో కష్టపడి పోలీసు ఉన్నత అధికారిగా విధులు నిర్వహిస్తున్న బేతపూడి ప్రసాదును చెట్టుకు కట్టేసి కొడతాము అంటూ బహిరంగంగా మీడియాతో చెప్పటం ప్రజాస్వామ్యానికి ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారని ఇలాంటి వ్యక్తిపై పోలీసు ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు.తక్షణమే డిఎస్పీకు ఆమంచి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎన్నికల మోడల్ కోడును ఉల్లంగించిన నేపథ్యంలో ఆమంచి పై ఎప్పుడు కూడా ఎన్నికలలో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా చీరాల గత ఐదు సంవత్సరాలుగా కరణం బలరామకృష్ణమూర్తి పాలనలో చీరాల నియోజకవర్గం ఎంతో ప్రశాంతంగా ఉందని అన్నారు. చీరాల నియోజకవర్గంలో కటారవారి పాలెంకు చెందిన ఒక వ్యక్తి వద్ద రూ.73 లక్షలు ఏ ఆధారాలు లేకుండా ఉండుట గమనించిన పోలీసు అధికారులు పట్టుకోవడం జరిగింది అని ఆ విషయమై ఏ సంబంధమూ లేని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ ఆ ప్రదేశానికి వచ్చి పోలీసులు నేరం చేసినట్టు ఆందోళనకరమైన వాతావరణం సృష్టించి సాక్షాత్తు ఎన్నికల పరిశీలనాధికార ప్రాంగణంలోనే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా సమక్షంలో మాట్లాడుతూ చీరాల డియస్.పి బేతపూర ప్రసాద్ ఎన్నికల్లో ఏక పక్షంగా వ్యవహరిస్తూ ఇబ్బంది పెడుతూన్నాడని ఇదే విధంగా వ్యవహరిస్తే చెట్టుకు కట్టిస్తామని, రానున్న 2 లేక 3 రోజుల్లో ఇలాగే పరిస్థితులు ఉంటే జరగచేయ పరిణామాలకు మొత్తం వ్యవస్థ బాధ్యత వహించాల్చి వేస్తుందని ఆయన హెచ్చరించటం అధికారులును, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయటమే అన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన ఆమంచి పైన అట్రాసిటి కేసుతో పాటుగా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు కంచర్ల చిట్టిబాబు సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోసాల సుధాకర్, ఎన్.మోహన్ కుమార్ ధర్మ, వైసీపీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కట్టా గంగయ్య, గోసాల సుధాకర్ కంచర్ల చిట్టి బాబు బండికళ్ల నరేష్, వాసీమల్లి బ్రదర్స్, పిడతల అభిషేక్, సల్లూరి సత్యానందం, మేరీ బాబు భూషణం, తేళ్ల రాంబాబు, సురేష్, గొర్రెముచ్చు సోనీ, యాతం క్రాంతి, బడుగు విమళాకార్, మల్లెల రాజశేఖర్, యాతం క్రాంతి, చింత శ్రీను పలువురు పాల్గొన్నారు.

# మండలంలో 'గొట్టిపాటి' మెజారిటీపై బెట్టింగులు

**15000 మెజార్టీ పై సాగుతున్న బెట్టింగులు**

**టిడిపి గెలిస్తే లక్షకు లక్ష వైసీపీ గెలిస్తే లక్షకు రెండు లక్షలు**

**మండలం నుండి నాలుగు వేలు మెజార్టీ అంటున్న ' తేలప్రోలు రమేష్ '**

సంతమాగులూరు మేజర్ న్యూస్ : మే 13వ తేదీ ఎన్నికలు జరిగిన తరువాత మండలంలో బెట్టింగ్ రాయుళ్లు దూసుకుపోతున్నారు ఎమ్మెల్యే గొట్టిపాటికి 15 వేల మెజార్టీ పై మండలంలో పెద్ద స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి అయినప్పటికీ వైసీపీ శ్రేణులు ముందుకు రాకపోవడంతో టిడిపి గెలిస్తే లక్షకు లక్ష వైసీపీ గెలిస్తే లక్షకు రెండు లక్షలు ఇస్తామని పెద్ద స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి చాలా కొద్ది మంది వైసిపి వీరాభిమానులు లక్షకు రెండు లక్షల కావడంతో ఇద్దరు ముగ్గురు కలిసి బెట్టింగులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది గతంలో అద్దంకి నుండి కరణం బలరాం బాచిన చెంచు గరటయ్యలు గెలిచి ఉన్నప్పటికీ ఎమ్మెల్యే గొట్టిపాటి ఇద్దరు నీ ఢీకొని అద్దంకి నుండి మూడుసార్లు ( రద్దయిన) మార్టూరు నుండి ఒకసారి గెలిచి రికార్డులు సృష్టించారు గతంలో ఫ్యాక్షన్ గడ్డగా పేరుందిన మార్టూరు అద్దంకి నుండి నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే గొట్టిపాటి వ్యక్తిగత కక్షులకు పోలేదు తన సోదరుడు గొట్టిపాటి కిషోర్ బాబును ఆయనతో ముగ్గురు మిత్రులను కోల్పోయిన గొట్టిపాటి కుటుంబం హింస రాజకీయాలకు దూరంగా ఉంటూ కేవలం గ్రామాలలో అభివృద్ధి పైనే దృష్టి సారించి హత్యా రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు ఎమ్మెల్యే గొట్టిపాటి. యాక్షన్ కక్షలతో నష్టపోయిన సంతమాగులూరు మండలం గొట్టిపాటి వ్యక్తిగత ఇమేజ్తో ఆయన పట్ల అభిమానంతో గొట్టిపాటి కుటుంబానికి కంచుకోటగా ఉంటూ వచ్చింది దీనితో పాటు ఎమ్మెల్యే గొట్టిపాటి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఉండడం పట్ల యువత ఆయన మనస్తత్వానికి దగ్గరయ్యారు దీనితో మండలంలో తిరుగులేని నాయకుడిగా గొట్టిపాటి ప్రత్యేకతను సంతరించుకున్నారు హత్య రాజకీయాలతో కుటుంబాలు నష్టపోతాయని అభివృద్ధిపై దృష్టి సారించాలని తన అనుయాయులకు చెప్పుకుంటూ రావడంతో మండలంలోని అన్ని వర్గాలు ఆయనకు దగ్గరయ్యాయి దీనితో పాటు మండలంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు తన సోదరుడు ఎన్ఆర్ఐ తేలప్రోలు సుబ్బారావు ఆర్థిక సహకారంతో రెండుసార్లు కరోనా సంభవించిన సమయంలో గొట్టిపాటి ఆదేశాలతో మండలంలోని చాలా గ్రామాలలో ప్రతి ఇంటికి 10 కేజీలు బియ్యం ఐదు కేజీలు కూరగాయలు నూనె కందిపప్పు వంటి నిత్యావసర వస్తువులను అందించి పార్టీకి ఎనలేని సేవలు అందించారు ఇవన్నీ కృషి గొట్టిపాటి ఇమేజ్ ని మరింత పెంచాయి అని పలువురు ఆయా సందర్భాలలో చెప్పుకోవడం పార్టీకి మరింత బలాన్ని చేకూర్చింది అని విశ్లేషకులు భావిస్తున్నారు

# ఘనంగా సాధిక్, ఆదిల్ ల అఖీకా వేడుకలు

పొదిలి ,మేజర్ న్యూస్ :షేక్ బందీసాహెబ్ మనవళ్లు షేక్ మస్తాన్ భాష, షేక్ షమీల బేగం ల కుమారులు షేక్ మొహమ్మద్ సాదిక్, షేక్ మొహమ్మద్ ఆదిల్ ల అఖిక వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ





కార్యక్రమంలో పలువురు పాల్గొని చిన్నారులు షేక్ మొహమ్మద్ సాదిక్, షేక్ మొహమ్మద్ ఆదిల్ ల ఆశీర్వదించారు. కార్యక్రమంలో బొద్ధి కూరపాడు సర్పంచ్ మందా సాంసంగ్ , మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా,కుటుంబ సభ్యులు షేక్ మీరావలి, సయ్యద్ పీరావలి, షేక్ సుభాని, షేక్ బందీ సాహెబ్ , షేక్ పేద ఇస్మాయిల్, షేక్ ఆదంసా, షేక్ షఫీ, షేక్ మదర్ వలీ, షేక్ మదర్ భాష, చీమకుర్తి రఫీ, షేక్ మహబూబ్ బాషా, షేక్ ఖాసిం సాహెబ్, షేక్ చిన్న ఖాసీం సాహెబ్, షేక్ కరీముల్లా, ముల్లా షరీఫా, ముల్లా జిందా భాష, షేక్ నాయబ్ రసూల్ , షేక్ షాహిద్ ,షేక్ సమీర్, ముల్లా ఆరీజ్ , రుక్కు, సయ్యద్ ముజ్ హర్ , సయ్యద్ ఆసిఫ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు... - సూర్యనగర్‌లో కార్డెన్ సెర్చ్‌లో 10 వాహనాలు సీజ్**



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి పట్టణంలోని సూర్యనగర్‌లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్.ఐ.కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలసి సూర్యనగర్‌లోని ప్రతి ఇల్లూ తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి చీమకుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సి.ఐ.దుర్గా ప్రసాదు సూర్యనగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై రౌడీషీట్ తెరుస్తామని సి.ఐ. హెచ్చరించారు. కార్డెన్ సెర్చ్‌లో సి.ఐ.తో పాటు ఎస్.ఐ.,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః 25వ తేది 33 కె.వి.లైన్ ఉప్పలపాడు నుండి చీమకుర్తి నందు పి.ఎం.ఐ.వర్క్ జరుగుతుందని, కావున శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చీమకుర్తి మరియు నార్త్ సబ్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్‌కు అనగా చీమకుర్తి మరియు ఆర్.ఎల్.పురం పరిశ్రమలకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని, కావున విద్యుత్తు వినియోగ దారులు గమనించి సహకరించాలని చీమకుర్తి విద్యుత్తుశాఖ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కల్పన

కనిగిరి, మేజర్‌న్యూస్: డిగ్రీ కళాశాలల విద్యా, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా పిఎం ఉషా 2024 పథకం క్రింద కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 5 కోట్లు నిధులు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉషా రాణి తెలిపారు. ఉన్నత విద్య శాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆదేశాల మేరకు శుక్రవారం సి.పి.డి.సి సభ్యులు, కళాశాల సిబ్బంది, ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ఇంజనీర్లతో ప్రిన్సిపాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా కళాశాలలో నూతన తరగతి గదుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న తరగతి గదులను పునరుద్దరణ, భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు వైఫై కనెక్టివిటీ వంటి నాలుగు కాంపోనెంట్స్ కొరకు నిధులు వినియోగించడం జరుగుతుందని చెప్పారు. కళాశాల సి.పి.డి.సి సభ్యులు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ముక్కు బాల కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో



వెనుకబడి ప్రాంతమైన కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచడానికి కళాశాలకు 5 కోట్లు మంజూరు చేయడమనేది ఈ ప్రాంత విద్యార్థుల అదృష్టమని అన్నారు. కనిగిరి పట్టణ పరిసర గ్రామీణ ప్రాంతలలోని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణ రెడ్డి, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,గుడ్ హెల్ప్ రమేష్ బాబు, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డి.జయ కుమారి, పిఎం ఉషా కోఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ మాల కొండయ్య, ఎ.పి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశానికై దరఖాస్తులు చేసుకోవా ల్సిందిగా ప్రిన్సిపాల్ కె.రజిని శుక్రవారం తెలిపారు. 3వ తరగతిలో 40 సీట్లు,4వ తరగతిలో 36 సీట్లు, 5వ తరగ తిలో 33 సీట్లు, 6వ తరగతిలో 28 సీట్లు, 7వ తరగతిలో 16 సీట్లు, 8వ తరగతిలో 24 సీట్లు, 9వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని, వీటిని లాటరీ పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 6303145785 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# ఆకట్టుకుంటున్న విజ్ఞాన శిబిరం

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శి నగర పంచాయతీ శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు



ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలను ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ సహకారంతో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులకు కథలు చెప్పుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న ఆముద్రిక కథలు చెప్పుట,



చిత్రలేఖనము, పేపర్ ఆర్ట్ వంటి సృజనాత్మ కార్యక్రమాలు ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. దర్శి నగర పంచాయతీ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఈ వేసవి విజ్ఞాన శిబిరాలకు హాజరై సృజనాత్మక కథలను పెంచుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రోత్సహించి వేసవి విజ్ఞాన శిబిరములో పాల్గొనదలచిన ఫ్యాకల్టీసు తనతో సంప్రదించాలని స్థానిక శాఖ గ్రంథ పాలకురాలు మొట్టెం విజయ్ కుమారి కోరాం

# దివ్యాంగ బాలుర వసతి గృహ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులైన (వికలాంగుల) బాలుర కోసం ప్రత్యేక వసతి గృహం సంతపేట, ఒంగోలు లో నిర్వహించబడుతుంది. ఈ వసతి గృహం నందు ఉచిత భోజనం, వసతి, ప్రతి నెల కాస్మెటిక్స్ సదుపాయము ప్రభుత్వం నిబంధనలు ప్రకారం కల్పించబడును వారి సహాయార్థం ప్రత్యేక సహాయకుడు సౌలభ్యం కూడా కలదన్నారు. 2024-25 విద్యా సంవత్సరంకు గాను 1వ తరగతి నుండి 12వ ఆ పై తరగతలు, ప్రత్యేక విద్యా కోర్సుల తరుగతులు చదువుకొనే దివ్యాంగులైన బాలురు అర్హులు శారీరక అంగ వైకల్యము పాక్షిక అంధత్వము, పాక్షిక వినికిడి లోపము కలిగి ప్రభుత్వ వైద్యశాల నుండి ధృవీకరణ పత్రము పొందిన బాలురు, ఈ సదుపాయాన్ని ఉపయోగించు కోవలసిందిగా మరిన్ని శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన ఒక ప్రకటనలో కోరారు. పూర్తి వివరాలకు 08592-281310 నెంబరును సంప్రదించాలన్నారు.

# విద్యా చైతన్య ప్రచార ఉద్యమం

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో విద్యా చైతన్య ప్రచార ఉద్యమం కార్యక్రమం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దర్శి నియోజకవర్గ కన్వీనర్ కావూరి నాగమణి అధ్యక్షతన దర్శి నగర పంచాయతీ పరిధిలో ఆటోనగర్, ఎన్నెస్పీ కాలనీలలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 2024 -2025 విద్యా సంవత్సర కాలంలో ప్రతి ఒక్క బడుగు బలహీన వర్గాలతో



పాటు మధ్యతరగతి విద్యార్థులు ఆర్థికంగా సామాజికంగా విద్య స్ఫూర్తితో ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలో చదువుకునే ప్రతి విద్యార్థి ప్రభుత్వం నిర్వహించిన పోటీలలో పాల్గొని విద్య చైతన్య స్ఫూర్తితో తన ప్రతిభను చాటుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని ఉన్నత శిఖరాలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ విద్యసంస్థలలో 25శాతం రిజర్వేషన్ అందిపుచ్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, సచివాలయ వాలంటరీ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం చేపట్టిన అధికారులు

## - 'సూర్య' కథనానికి స్పందన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం అనే శీర్షికన ఇటీవల నేటి దినపత్రిక 'సూర్య'లో వార్త ప్రచురితమైనందున అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గత రెండురోజులుగా స్థానిక ప్రధాన రహదారి బ్యాంకు సమీపంలో అధికారుల పర్యవేక్షణలో డ్రైనేజీ కాలువలను పగులగొట్టి పేరుకుపోయిన చెత్తచెదారం తొలగించారు. అదేవిధంగా పట్టణంలోని డ్రైనేజీ కాలువలు పరిశీలించి మురుగునీరు రహదారిపైకి రాకుండా పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టనున్నట్లు ప్రజలు పరిశుభ్రతకు సహకరించాలని తెలిపి డ్రైనేజీ కాలువలు మురుగునీరు అదేవిధంగా పట్టణంలో అక్కడక్కడ పేరుకుపోయిన మట్టిని తీసి ట్రాక్టర్ ద్వారా బయట ప్రదేశంలో డంపింగ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ త్వరలోనే






పట్టణంలో డ్రైనేజీలకు సంభందించి మురుగునీరు నిల్వలులేకుండా శాశ్వత పరిష్కారంగా మరమ్మత్తులు చేపడతామని పట్టణంలో చెత్తాచెదారం తొలగించి బ్లీచింగ్ చల్లించనున్నట్లు శుభ్రత పరిశుభ్రతకు పట్టణప్రజలు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా సమాజంలో సమస్యలను ప్రచురించి పరిష్కరించడానికి కృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి పట్టణంలో పారిశుద్ధ్యం చేపట్టిన అధికారులకు పట్టణప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ ఇఒపీఆర్డీ సుందరరామయ్య, ఆర్‌డబ్ల్యుయస్ ఎఇ రమేష్, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, కార్మికులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై ఏడు గేదెల మృతి

## రూ.5 లక్షల నష్టం

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని నాయుడుపేట పొలాల్లో మేతకు వెళ్లిన ఏడు గేదెలు తెగిపడిన విద్యుత్ కండక్టర్ తీగే తగిలి షాక్ కు గురై శుక్రవారం మృత్యు వాత పడ్డాయి. గొట్లగట్టుకు చెందిన మోరబోయిన మాలకొండయ్య, పి వీరనారాయణకు చెందిన 3గేదెలు , ఉప్పుటూరి శ్రీనివాసులు,ఆంజనేయులు ,చిన్నమాల కొండయ్యలకు చెందిన ఒక్కొక్క గేదచొప్పున మృతి చెందాయి. వీటి విలువ ఐదు లక్షల రూపాయలకు పైగా ఉంటుందని బాధితులు వాపోయారు. తమకు ప్రభుత్వం నుంచి విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం అందించాలని అభ్యర్థిస్తున్నారు. విద్యుత్తు ఏఈ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. నష్ట పరిహారం కోసం ఉన్నత అధికారులకు నివేదిస్తానన్నారు.



# కౌన్సిలర్ విసి రెడ్డిని పరామర్శించిన డాక్టర్ లలిత్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి కౌన్సిలర్ వేమిరెడ్డి చెన్నారెడిని దర్శి కూటమి ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ జైల్లో రిమాండ్ ఖైదీగా కౌన్సిలర్ విసి రెడ్డిని కలుసుకొని పరామర్శించారు. దర్శిలోని సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న 2వ వార్డ్ కౌన్సిలర్ విసి రెడ్డిని డాక్టర్ లలిత్ సాగర్ పరామర్శించారు. వారితో పాటు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్ ఉదారం సుబ్బారావు, నక్కరంగగోపు ఎర్రయ్య, నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల కళ్యాణం


పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సీతారాముల వారి స్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వింజం తిరుపతి నాయుడు, ధనలక్ష్మి దంపతులు పీటలపై కూర్చొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు కన్నుల పండుగగా నిర్వహించిన తంతును తిలకించేందుకు పంచాయతీ పరిధిలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.





# పాత సినిమా పేర్లతో కొత్తగా వచ్చిన మూవీస్ ఏంటో తెలుసా?




**ఆలీబాబా 40 దొంగలు బి విఠలాచార్య దర్శకత్వంలో గౌతమీ పిక్చర్స్ పతాకంపై నిర్మింపబడిన జానపద సినిమా. 1970 దశకంలో తీసిన ఈ చిత్రం అత్యంత ప్రేక్షకాధరణ పొందినది.**

నిర్మాణం ఎస్. రామబ్రహ్మం, అనూరాధాదేవి
సంగీతం ఘంటసాల
తారాగణం
నందమూరి తారక రామారావు, జయలలిత, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ
కధ



ఒక అడవి ప్రక్క గ్రామంలో ఆలీబాబా తన తల్లితో నివాసం ఉంటాడు. ఆలీబాబా అన్న కాశిం (నాగభూషణం) వ్యాపారస్తుడు, ఊళ్లో పెద్దమనిషి. అన్నా వదినలు వాళ్ళ ఆస్తులను అనుభవిస్తూ పెద్దమేడలో ప్రక్కనే ఉంటారు. ఆలీబాబా అడవికి వెళ్ళీ కట్టెలు కొట్టీ అమ్ముకొని బ్రతుకుతుంటాడు. తమ్ముడు ఆలీబాబా ఆవారాగా తిరుగుతుంటాడు. అన్నగారికి తమ్ముడంటే యిష్టమే కానీ వాణ్ని బాగు చేయాలని మందలిస్తూ వుంటాడు. వదిన (సూర్యకాంతం)కి మరిది, అతన్ని వెనకేసుకుని వచ్చే అత్తగారు (హేమలత) అంటే మంట

ఇక రెండో వైపు అడవిలో దొంగలనాయకుడు మిక్కిలినేని వాళ్ళు అడవిలో ప్రయాణికులను, గ్రామాలను కొల్లగొట్టి సంపదను ఒక కొండ ప్రాంతంలో గుహలో దాస్తుంటారు. గుహ ద్వారం ఒక మంత్రంతో తెరుచుకుంటుంది. మిక్కిలినేనికి ఓ రోజు వాళ్ళ ఎత్తుకొచ్చిన పెట్టెలో ఓ పాప కనబడితే ముచ్చటపడి ఆమెను పెంచి పెద్ద చేసి మార్జువానా అని పేరు పెడతాడు. సత్యనారాయణకు ఆమె అంటే యిష్టం. కానీ ఆమెకు అతనంటే యిష్టం లేదు. ఊళ్లలో డాన్సులు చేస్తూ ఏ వూరు కాస్త పచ్చగా వుందో చూడాలన్న ప్లానుతో వాళ్ళ ఆలీబాబా వూళ్లో డాన్సు చేస్తూండగా ఆలీబాబా సాహసం చూసి యిష్టపడుతుంది.

కట్టెలు కొట్టుకు వచ్చేందుకు వెళ్ళే ఆలీబాబాకు అప్పుడవుడు మార్జియానా కలుస్తుంది. ఒక రోజు అద్దెకు తెచ్చిన గొడ్డలి పారేసుకుని ఏం చేయాలో పాలు పోక ఉన్న అతడికి గుర్రాలపై వెళుతున్న దొంగల గుంపు కనబడుతుంది.

## పాటలు


1. అల్లా యాఅల్లా మనిషికి మనిషికి రకరకాలుగా ఘంటసాల
2. చలాకైన చిన్నది బలేబలేగున్నది కన్నుసైగ సుశీల, ఘంటసాల
3. చల్లచల్లని వెన్నెలాయె మల్లెవూల పానుపాయె జయలలిత
4. నీలో నేనై, నాలో నీవై, తీయని కలలే కందాము ఎడబాయని జంటగ వుందాము సుశీల, ఘంటసాల
5. భామలో చందమామలో ఘంటసాల,సశీల, ఎల్.ఆర్.ఈశ్వరి, ఎస్.పి.బాలు
6. మరీ అంతగా బిడియమైతే మనసు ఆగనంటుంది ఘంటసాల, సుశీల
7. లెలో దిల్బహార్ అత్తర్ దునియా మస్తానా అత్తర్ ఒక్కసారి ఘంటసాల
8. సిగ్గు సిగ్గు చెప్పలేని సిగ్గు తొలి చిగుళ్ళు వేసే సిగ్గు సుశీల, ఘంటసాల

వాళ్ళను అనుసరించి వెళ్ళీ వాళ్ళ మంత్రం పట్టి దానితో గుహలో ప్రవేశిస్తాడు. అక్కడ కల అపార సంపదను చూసి దానిలో నుంచి కొన్ని సంచులతో గుర్రంపై తీసుకొని రహస్యంగా ఇంటికి వస్తాడు. అన్నా వదినలు వీళ్లింటికి వచ్చినవుడు పోయిన గొడ్డలి బదులు హీరో పక్కింటివాడికి గుప్పెడు వరహాలు యివ్వడం చూస్తారు. వచ్చిన డబ్బుతో అన్నగారి చేతులమీదుగా సత్రాలు కట్టించి, అన్నదానం చేయిస్తున్న ఆలీబాబాను ఎలా వచ్చింది ఇంత సంపద అని నిలదీయడంతో అన్నే కదా అని ఫలానా చోట గుహ వుందని చెప్పడంతో అన్న అక్కడికి ప్రయాణం కడతాడు. గుహకు వెళ్లిన అన్నగారు మంత్రం చదివి లోపలకు వెళ్తాడు కానీ అక్కడ డబ్బు చూసి మతి పోగొట్టుకుని బయటకు వచ్చే మంత్రం మర్చిపోతాడు. దొంగలు వచ్చి అతన్ని పట్టుకుంటారు. దొంగలగుహలో అతన్ని ఎంత తన్నినా తన తమ్ముడి పేరు చెప్పడు. విలన్ సత్యనారాయణ అతన్ని తీసుకుని మిక్కిలినేని యింటికి తీసుకువచ్చి అక్కడ చిత్రహింసలు పెడుతూండగా అతని ఆచూకీ తెలుసుకుని హీరో అక్కడకు వెళతాడు. అక్కడ అతడిని చూసిన మార్జినా అక్కణ్నుంచి పారిపోవడానికి సాయపడింది. దాంతో కోపం వచ్చిన విలన్ హీరోయిన్ను కాల్చబోగా అడ్డుపడిన మిక్కిలినేనికి గుండు తగిలి చనిపోతడు. అన్నగారిని యిల్లు చేర్చాక హీరో మళ్లీ అక్కడకు వచ్చి హీరోయిన్ను విలన్ బారినుండి కాపాడి తెసుకొస్తాడు. అన్నగారికి వైద్యం చేసి మామూలు మనిషిని చేయడానికి వైద్యుడు అల్లు రామలింగయ్యకు కళ్లకు గంతలు కట్టి తీసుకుని వస్తాడు. అన్నగారు బాగుపడ్తాడు.

దొంగలు తమ గుహ ఆచూకీ తెలిసున్నవాడి గురించి వాకబు మొదలెడ్తారు. తన్నిన వాడికి వైద్యం కావాలి కాబట్టి గ్రామ వైద్యుడిని పట్టుకుని కళ్లకు గంతలు కట్టి తీసుకెళితే ఇదే యిల్లు అంటాడు. అప్పుడు దొంగ తలువుమీద ఓ మార్కు పెడతాడు. మార్జియానా అది చూసి పక్కనున్న యిళ్లన్నిటికీ అదే మార్కులు పెడుతుంది. దాంతో దొంగ కనుక్కోలేకపో తాడు. మరుసటిరోజు యింకో విధంగాచేసినా అలాగే జరుగుతుంది.

అత్తర్ సాయిబు వేషంలో ఉన్న విలన్ని మోర్జియానా కంట పడుతుంది. ఆమె కోసం ఊరిపై దాడి చేయబోతాడు. కానీ హీరో వుపాయంతో పశువుల కొమ్ములకు, చెట్ల కొమ్మలకు దివిటీలు కట్టి దొంగలను హడలగొడతాడు. అదంతా హీరో బలగమే అనుకుని బెదిరిన విలన్ పీపాల్లో తన అనుచరులను దాచి హీరో యింటికి తీసుకుని వస్తాడు. 39 పీపాల్లో తన అనుచరులను దాచి, చప్పట్లు తట్టినవుడు రమ్మనమని చెప్తాడు. ఆలీబాబా తల్లి హీరోయిన్ను నూనె తీసుకురమ్మనమని అంటే ఆమె పీపాలో మనుష్యులు వున్న సంగతి తెలుస్తుంది. తను వెళ్లి విలన్ముందు డాన్సు చేస్తూండగా గంట కొట్టినవుడల్లా ఆలీబాబా పీపాలను కిందకు దొర్లించేస్తాడు.

దొంగలనాయకుడు హీరోయిన్ను గుహకు ఎత్తుకుని బంధించి హింసిస్తుంటే హీరో వచ్చి విలన్తో యుద్ధం చేసి మార్జియానాను కాపాడి ధనం తీసుకువచ్చి ఆమెను పెళ్లాడి అందరికీ ధాన ధర్మాలు చేస్తూ కాలంగడువుతాడు



**విశేషాలు..** అరేబియన్ నైట్స్ ప్రకారం ఆలీబాబా కథలో అతను దొంగల గుహ కని పెట్టేనా టికే వివాహితుడు. అతనికి తన తెలివితేటలతో అడుగ డుగునా సహాయపడిన మార్జియానా అతని అన్నగారి యింట్లో పనిమనిషి. ఇం దులో హీరోని ప్రేమిం చిన దొంగల నాయకుడి కూతురుగా మార్చుకొ న్నారు. నిజానికి ఒరిజినల్లో ఆలీ బాబు దానాలు గ్రటా చేసేయడు. దొంగల నాయకుణ్ని చంపి తనను రక్షించిన మార్జియానాకు బానిసత్వం నుండి విముక్తి ప్రసాదించి తన అన్నగారి అబ్బాయికిచ్చి పెళ్లి చేస్తాడు. ఆ తర్వాత దొంగల గుహకు అప్పుడప్పుడు వెళ్లి డబ్బు తెచ్చు కుంటూ వుంటాడు. తన తర్వాత పిల్లలకు, మనుమలకు ఆ మంత్రం నేర్పి తరతరాలుగా ధనికు లుగా వుండేట్లు చేస్తాడు. ఈ పేరుతో ఎంజీఆర్, భానుమతి లతో మొదట తమిళంలో తీసారు, తరువాత దానినే తెలుగులో డబ్బింగ్ చేసారు. అయితే ఆ సినిమాకు ఈ సినిమాకు చాలా మార్పులున్నాయి. తమిళ సినిమాలో అన్న చనిపోతాడు. శవాన్ని తీసుకొచ్చిన హీరో దానిని కుట్టి తరువాత జబ్బుతో చనిపోయినట్టుగా చెప్పి దహనక్రియ చేస్తాడు.



## ముగిసిన బావదేవుని బ్రహ్మోత్సవాలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల శ్రీ క్షీర బావున్నారాయణ స్వామి ధ్వజారోహణతో ముగించారు. స్వామివారు దేవివరులతో పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రమునకు మేళతాళాలతో వసంతోత్సవము, చూర్ణోత్సవము, గ్రంథోత్సవము, పంచామృత అభిషేకం సుదర్శన మూర్తికి చక్ర స్నానముతో ముగించారు. అనంతరం పురవీధుల్లో చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తూ శిఖరం వారి వీధిలో శిఖరం భుజంగేంద్ర మౌళి ఇంటి వద్ద వార్షికంగా జరిగే దోపు ఉత్సవంలో తిరుమంగై అమ్మవారు చరిత్రను స్మరించుకొని దేవాలయంలో పూర్ణాహుతి ధ్వజ అవరోహణ చేసుకొని బ్రహ్మోత్సవము ముగింపు పలికారు. ఈ కార్యక్రమం ఆగమ ప్రవర శ్రీమన్ ఎన్ వి పాంచ జన్య కృష్ణమాచార్యులు, విజయసారధి రాఘవస్వామి, విభీనాస మూర్తి పర్య వేక్షణలో జరిగాయి. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేశరాజు వెంకట రమణబాబు, కార్యనిర్వహణాధికారి భావనారాయణ స్వామి దేవస్థానము ఈవో టివి వెంకటేశ్వర్లు ఈ ఉత్సవాలను వైభవంగా జరిపించారు.

# పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్





బాపట్ల, మేజర్‌న్యూస్: పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అధికారులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు బాధ్యత ఏఆర్‌ఓలదేనని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. అపోహలు, నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు ఆయన సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ప్రతి నియోజక వర్గంలో సగటున రెండు వేలకు పైగా ఓట్లు ఉన్నాయన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపు మూడు రౌండ్స్ లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పత్రాలున్న కవర్లను స్కానింగ్ చేసే సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఈసీఐ స్థిరమైన నిబంధనలు తెలుసుకుని వాటినే అనుసరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల పరిశీలన సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోఓ హ్యాండ్ బుక్‌లను ఏఆర్‌ఓలు అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈటీపీబీఎస్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్ధంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈసీఐ మార్గదర్శకాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్, ఉప కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఐటి నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, వివిధ విభాగాల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# అల్లరి మూకలను చెదరగొట్టటానికే 'మాబ్ ఆపరేషన్' మాక్‌డ్రిల్

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలి

గెలుపు ఓటములు సహజం

ప్రజలు కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలి

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు



బాపట్ల జిల్లా, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు-2024 కౌంటింగ్ నేపథ్యంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నా.. అల్లరి మూకలు విధ్వం సానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వేవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను పరిరక్షించటమే లక్ష్యంగా బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు పర్యవేక్షణలో, జిల్లాఆర్మ్డ్ రిజర్వు ఇన్స్పెక్టర్ లు, రిజర్వు పోలీస్ సిబ్బంది మే 24న శుక్రవారం చీరాలలోని గడియారం స్థంభం సెంటర్ వద్ద "మాబ్ ఆపరేషన్" మాక్ డ్రిల్ నిర్వహించారు. ముందుగా ఓ వైపు ప్లకార్డులు చేత పట్టిన ఆందోళన కారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొ నేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే పై అధికారుల అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించుట, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించుట, లాఠీ చార్జ్ చేపట్టుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయుట. అప్పటికి పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా అత్యంత పరిపక్వతతో ప్రదర్శించారు. బాపట్ల జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను కట్టడి చేసేందుకు, జన సమూహాలను నిలువరించుటకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు శుక్రవారం చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో మాబ్ ఆపరేషన్ డ్రిల్ ను నిర్వహించడం జరిగిందన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించ డానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది. ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు అనే దాని గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకుగాను నిర్వహించడం జరి గిందన్నారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు ప్రజలు జూన్ 4న జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా, కౌంటింగ్ ముగిసిన అనంతరం ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ అభ్యర్థులు ఎవరు గెలిచిన, ఓడినా సంయమనంతో వ్యవహరించాలని, సెక్షన్ 144 సి.ఆర్.పి.సి, 30ఏపీ పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున రెచ్చగొట్టే విధంగా ఏటువంటి వ్యాఖ్యలు చేయరాదని, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించుకోవ డానికి అనుమతి లేదన్నారు.

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేవిధంగా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు మెలగాలని, ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగించిన, ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడిన అలాంటివారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీ షీట్స్ కూడా తెరవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్, చీరాల 10వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ పి.శేషగిరిరావు, చీరాల 2 వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ సోమశేఖర్, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఎస్సైలు, వేటపాలెం ఎస్.ఐ, చీరాల రూరల్ ఎస్.ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల రుణాలు పొందటంలో పెరిగిన ఇక్కట్లు

(ఫైల్ ఫోటో)



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మహిళా పొదుపు సంఘాల రుణ వితరణ, వసూళ్ళలో దేశంలోనే అగ్రగామిగా ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న విషయం విధితమే. పొదుపు సంఘాల పనితీరు ఎంతో చక్కగా ఉన్నందున ఒక్కో సంఘానికి గరిష్ఠంగా 20లక్షల వరకు రుణాలు బ్యాంకులు ఇస్తున్నారు. అయితే ఈ రుణాలు మైక్రో క్రెడిట్ ప్లాన్ ఆధారంగా బ్యాంకులు ఇస్తున్నాయి. ఈ ఎంసిపి పొదుపు సంఘాలకు ఎంఇపిఎంఎ, డిఆర్‌డిఏ వాళ్ళు ఇస్తారు. అయితే చాలా చోట్ల ఈ ఎంసిపి ఇవ్వడానికి ఐకెపి, వెలుగులో పనిచేస్తున్న సిబ్బంది రూ.10వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. మేము లోన్లు తీసుకుని కడుతున్నాం, బ్యాంకర్లు ఇస్తున్నారంటే 'మాకు తెలియకుండా, మేము లేకుండా వాళ్ళు ఎలా చేస్తారు, మేము కంప్యూటర్లలో అన్ని చేయాలి. డబ్బులిస్తేనే చేస్తాం లేదంటే కాదు అని చెప్తున్నారు. దీనిలో చేసేది ఏమిలేక అధికారులు అడిగిందంతా ఇచ్చి ఎంసిపి, ఇతర డాక్యుమెంటేషన్ వర్క్ చేయించుకుంటున్నారు. కూలీనాలీ చేసుకుని కష్టపడి లోన్లు కట్టుకుం టుంటే ఇంత డబ్బు ఎంఇపిఎంఎ, డిఆర్‌డిఏ వాళ్ళు ఎందుకు వసూలు చేస్తున్నారు. దీనికి ఎవరూ అడగరా అని పొదుపు సంఘాల మహిళలు వాపోతున్నారు.